చదువు "కొనే" దెలా..?

అందలమెక్కిన ప్రైవేటు విద్య
నేటి నుంచి పాఠశాలల పున:ప్రారంభం



విశాలాంధ్ర-పులివెందుల: నిముషాలు గంటలై.. గంటలు వారాలై.. వారాలు నెలలై..ఈ ఏడాది కాలం పూర్తయింది. వేసవి కూడా పూర్తికావడంతో పాటు సెలవులు కూడా ముగిశాయి. గురువారం నుంచి పాఠశాలలు పున ప్రారంభంకానున్నాయి. ప్రైవేటు విద్య అందలమెక్కింది. సామాన్యుడికి అందనంత ఎత్తున ఫీజులు ఉన్నాయి. ఏటా విద్యార్థుల ఫీజులు మాత్రం రెంటింపవుతున్నాయి. దీంతో సామాన్యుడికి ప్రైవేటు విద్య అమడదూరంలోనే ఉండిపోయింది. జూన్ అంటేనే దడపుట్టిస్తుంది. అటు పాఠశాలల పున ప్రారంబం ఇటు ఖరీఫ్ రెండు ఒకే నెలలో వస్తాయి. జూన్ నెల.. గడిచేదెలా అన్న ఆలోచనలు తల్లిదండ్రుల్లో మొదలైంది. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల వసూళ్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అధిక ఫీజులను వసూలు చేస్తూ నిలువునా దోపిడీ చేస్తున్నాయి. సీబీఎస్ ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేంబ్రిడ్జ్, ఇంటర్నేషనల్ వంటి పేర్లతో లక్షల రూపాయల ఫీజులనుకంప్యూటర్ ల్యాబ్‌లు డిజిటల్ చదువులంటూ తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేస్తున్నాయి ఎల్‌కెజికే లక్షలాది రూపాయల చొప్పున ఫీజు వసూలు చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. పదో తరగతి వరకు ఆ ఫీజు ఎంత వరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ-టెక్నో, టెక్నో కరికులమ్, ఒలంపియాడ్ పేరిట దోచుకుంటు న్నాయి. చదువుకునే పరిస్థితి నుంచి చదువుకొనే దుస్థితి వచ్చింది. ప్రయివేటు, విద్య అంటే స్వాతంత్ర్యం వచ్చాక, నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి రాకముందు వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతోనే చాలా మంది విద్యాసంస్థలను స్థాపించారు. అందులో భాగంగానే ఎయిడెడ్ విద్యాసంస్థలు వచ్చాయి. సరళీకృత ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక ప్రతిదీ ఇప్పుడు అంగడి సరుకుగా మారింది. అందులో భాగంగా చదువు కూడా వ్యాపారంగా మారింది. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు సేవను పూర్తిగా మరిచి విద్యావ్యాపారం చేస్తున్నాయి.

ఫీజుల నియంత్రణ చట్టం ఎప్పుడు?

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యావ్యాపారాన్ని నియంత్రిస్తామని పాలక ప్రభుత్వాలు చెబుతున్నా అధికారం లోకి వచ్చాక అందుకోసం చర్యలు చేపట్టలేదన్న

2



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 12 జూన్, 2025 | 8 పేజీలు

ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి :ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి:పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలనిజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు.బుధవారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ.వెంకటాద్రి, రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా ఏడాది పాలనలో ఎనలేని అభివృద్ధి
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలోనే అన్నమయ్య జిల్లాలో ఊహించని విధంగా ఎనలేని అభివృద్ధి జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన శుభ సందర్భంగా బుధవారం రాయచోటి కలెక్టరేట్లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తో కలిసి జిల్లావ్యాప్తంగా 143.81 కోట్లతో పూర్తయిన 1377 పనుల ప్రారంభోత్సవం. 81.53 కోట్లతో 255 నూతన పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎవరు కనివిని ఎరుగని రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రతి చోట్ల ఆర్ అండ్ బి రోడ్లు వేసి రహదారుల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దీపం-2 పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేద మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.పెన్షన్లకు సంబంధించి ఎప్పుడూ లేనివిధంగా అర్హులందరికీ పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఒకటవ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందే శనివారం రోజు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామ న్నారు. గతంలో ఇసుకకు సంబంధించి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జల్ జీవన్ పథకం ద్వారా 1800 కోట్ల రూపాయలతో రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి కుళాయి కనెక్షన్ ఇప్పించి మంచి నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్ట డం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శ్రీనివాసపురం రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ పనులు పూర్తి చేసేందుకు ఒకటి రెండు నెలలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సంపర్క్‌క్రాంతి రైలు రాజంపేటలో నిలుపుదల హర్షణీయం
మంత్రి మండిపల్లి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభం

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట ప్రజల సౌకర్యమే మాకు ముఖ్యమని, అందుకోసం నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తామని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట రైల్వే స్టేషన్ లో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా తిరుపతి న్యూఢిల్లీ మధ్య నడిచే సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు జండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజం పేట ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిం చేందుకు కూటమి నాయకుల సహకారంతో న్యూ ఢిల్లీ కి వెళ్ళే ప్రయాణికులు కోసం రాజంపేట లో సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు రాజంపేటలో నిలుపు దల చేసేలా చేయడం చాలా ఆనందంగా ఉందని, అలాగే ఈ అవకాశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, రాజంపేట ప్రజలకు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారంపై డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వళరాజు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే ప్రభుత్వ నిబం ధనలను ఉల్లంఘించి 1 నుండి 3వ తరగతి వరకు గ్రామీణ ప్రాంతాలలో 75000 రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో రూ.86 వేలు, 4 నుంచి 5వ తరగతి లకు గ్రామీణ ప్రాంతాల్లో 9000, పట్టణ ప్రాంతాల్లో రూ.10,500, జిల్లా కేంద్రాలలో 12000, ఫీజులు నిర్ధారించారు గాని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి తమ ఇష్టానుసారంగా నర్సరీకే 30000 నుండి 40,000 వసూలు చేస్తు విద్య ను అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తు, ఫిట్నెస్ లేని వాహ నాలను నడుపుతున్న ప్రతి కార్పొరేట్

2

చదువు "కొనే" దెలా..?

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలు. పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఈ దశలో విద్యార్థులకు అండగా ఉండాల్సిన విద్యార్థి సంఘాలు మూగబోయాయి. ఎక్కడే గాని ఒక ఉద్యమం జరిగిం దంటూ దాఖలాలు కనిపించలేదు. దీంతో ప్రైవేట్ పాఠశాలలు అద్దు అదుపు లేకుండా మరింత రెచ్చిపోతున్నాయి. దీంతో సామాన్యుడి జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులను నియంత్రించడంతోపాటు అధిక ఫీజులకు పాల్పడుతున్న పాఠశాలలు కళాశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం స్పందిస్తుందని ఆశిద్దాం.

డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకునే వరకు ఏఐఎస్ఎఫ్ పోరాటం ఆగదని అన్నారు. విద్యను వాణిజ్యరంగంగా మలుచుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవా లని, బాధ్యత లేకుండా పనిచేస్తున్న అధికారులపై చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు అన్నమయ్య జిల్లా కార్యదర్శి కే.మాధవ్, నియోజకవర్గ కార్యదర్శి కార్తీక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మేదర వీధిలో రెండు నెలలుగా తాగునీటికి ఇబ్బందులు

విశాలాంధ్ర -అట్లూరు: మున్సిపాలిటీ పరిధి 16,వ వార్డు మేదర వీధి కాలనీలో గత రెండు నెలలుగా మంచినీటి పైప్లైన్ డ్యామేజ్ తో బ్రహ్మసాగర్ నీరు రావడంలేదని ఆ కాలనీవాసులు పలువురు వాపోతున్నారు. తమ గృహాలలో మంచినీటి బోర్లు కూడా లేవని అదేపనిగా మున్సిపాలిటీ కొళాయి కనెక్షన్ తీసుకున్నామని అయితే మున్సిపాలిటీ కొళాయికి పైప్ లైన్ డామేజ్ తో నీటి సరఫరా రెండు నెలలుగా ఆగిపోయింది అంటూ కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని మేదర కాలనీలో ప్రజలకు నీటి సరఫరా అందించాలని ఆ కాలనీవాసులు పలువురు వాపోతున్నారు.మున్సిపల్ అధికారులు కానీ రాజకీయ నాయకులకు కానీ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే నీటి సరఫరా అందించాలంటూ కాలనీవాసుల విజ్ఞప్తి చేశారు.

హాస్టల్ భవనాలలో పోకల్ స్ప్రే

విశాలాంధ్ర -రాయచోటి:రాయచోటి పట్టణంలోని విద్యార్థుల వసతి గృహాలలో ఈగలు దోమలు అభివృద్ధి చెందకుండా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోకల్ స్ప్రే చేసినట్లు మలేరియా అధికారి సబ్ యూనిట్ అధికారి జయరామయ్య తెలిపారు. జిల్లా వైద్యాధికారిణి ఉషశ్రీ జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వసతి గృహాలలో స్ప్రే చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తెరుస్తున్న తరుణంలో హాస్టళ్లకు విద్యార్థిని, విద్యార్థులు వస్తారు కాబట్టి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రవిశంకర్ రామచంద్ర, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోలీసులపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి- సీఐ. యుగేందర్

విశాలాంధ్ర- పీలేరు: పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలని,మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారని పీలేరు అర్బన్ సీఐ. యుగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాటాలడుతూ పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారన్నారు. మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారని అన్నారు.. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేధిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.

ఘనంగా చిప్పిలి పాలేటి గంగమ్మ జాతర

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండలం లోని చిప్పిలిలో బుధవారం ఘనంగా పాలేటి గంగమ్మ జాతర జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి డీలు, బోనాలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు. వైసిపి నేత మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు.. మదనపల్లె వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, పలువురు నాయకులు హాజరయ్యారు. ఇందులో భాగంగా అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎంతో ఘన చరిత్ర ఉన్న గ్రామదేవత పాలేటి గంగమ్మ జాతరను గ్రామస్థులు ఐక్యంగా అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పండుగ సందర్భంగా సుదూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు, బంధువులు తమ స్వగ్రామానికి చేరుకుని ఇలాంటి వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఇలాంటి వేడుక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, వైసిపీ నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, ఈశ్వర్ నాయక్, శారదారెడ్డి, నాగమని, వినీత తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వృద్ధురాలికి గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె : ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో వృద్ధురాలికి మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. సత్యసాయి జిల్లా, ఎన్ పి కుంట మండలం, పి.కొత్తపల్లి కి చెందిన వెంకటేష్ మంగమ్మ (65) దంపతులు బ్రతుకు తెరువు కోసం 15ఏళ్ల కిందట మదనపల్లె కు వచ్చారు. స్థానిక అమ్మచెరువు మిట్టలో కాపురం ఉంటూ కూలి పనులతో కుటుంబాన్ని పోషించుకునేవారు. ఐదేళ్ల క్రితం వెంకటేష్ చనిపోగా, మంగమ్మ తన కుమార్తె వెంకటలక్ష్మి వద్ద ఉంటోంది. అమ్మచెరువు మిట్టలో గంగ జాతర జరుగుతున్న కారణంగా కుమార్తె, మనవడు గుడి వద్దకు వెళ్లడంతో మంగమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్నింది. ఈ సమయంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంగమ్మకు మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : ఆటో ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన బుధ వారం పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కురబలకోట మండలం, దిగువ బోయపల్లెకు చెందిన రెడ్డప్ప (43) తమ చెల్లెలు సుమలత కుమార్తె సింధూ (13)ను వెంటబెట్టుకొని ద్విచక్ర వాహనంలో మదనపల్లె కు బయలుదేరాడు. మార్గమధ్యంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద వెనుక నుంచి వచ్చిన ఆటో ద్విచక్ర వాహనాన్ని అధిగమించే క్రమంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో సింధు స్వల్పంగా గాయ పడగా, రెడ్డప్ప కు చెవుల్లోనూ ముక్కులోనూ రక్తం రావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు బాధితున్ని వెంటనే అదే ఆటోలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు.

2025 సంవత్సరం గోల్డెన్ ఆర్మ్ థీమ్ తో అడుగులు

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకుని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలతో పాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.జూన్ 12న మదనపల్లిలో సాల్ట్ ఆర్ట్, జూన్ 13న మదనపల్లి బెంగళూరు బస్టాండ్ లో రక్తదాన శిబిరంతో పాటు ఉచిత రక్త వర్గీకరణ, జూన్ 14న గుర్రంకొండలో రక్తదాన శిబిరంతో పాటు ఉచిత రక్త వర్గీకరణ, జూన్ 15న ములకలచెరువు లో రక్తదాన శిబిరంతో పాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు షెడ్యూల్ నేడు విడుదల చేశారు.రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా ఆరోగ్యవంతులైన యువత యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయాలని అదే విధంగా ప్రతి ఒక్కరు తమ తమ బ్లడ్ గ్రూప్ కూడా తెలుసుకొని ఉండటం వల్ల అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి వీలుగా ఉంటుందని గత 12 ఏళ్ల నుండి వేలాదిమందిచే రక్తదానం చేపించినటువంటి హెల్పింగ్ మైండ్స్ సంస్థ 2025 సంవత్సరం గోల్డెన్ ఆర్మ్ థీమ్ తో పలు సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు.

కలికిరి తహసీల్దార్ బదిలీ

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి తహసీల్దార్ మహేశ్వరి భాయి బదిలీ అయ్యారు.ఈ మేరకు కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం ఆమెను కలకడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆమె ఇక్కడికి వచ్చారు ఏడాదికాలంగా ఆమె కలికిరిలో విధులు నిర్వహించారు.

ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

విశాలాంధ్ర- మదనపల్లె : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మూడు నెలల అనంతరం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని వన్నూరుసాబు గుట్టకు చెందిన సలావుద్దీన్(63) వారపుసంతలో కూరగాయల వ్యాపారం చేసుకుని జీవనం సాగించేవాడు. ఇతను ఫిబ్రవరి 22వ తేదీన సంతకు వెళ్లి అక్కడ నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా అటుగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు సునీల్ ఇతన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సలావుద్దీన్ ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చాందిని బండిని ప్రారంభించిన టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి

మౌర్యరెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రజలు

విశాలాంధ్ర -సుండుపల్లె: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, మేనల్లుడు టిడిపి యువ నాయకులు నితిన్ మౌర్యరెడ్డి బుధవారం సుండుపల్లె మండలం, కుప్పగుట్ట పల్లె ఆంజనేయ స్వామి తిరునాల డీలర్ రాజా ఆహ్వాన మేరకు ఏర్పాటు చేసిన చాందిని బండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుండుపల్లె మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బాణాసంచా డప్పు వాయిద్యాల మధ్య టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్,కార్పొరేట్ అధిక ఫీజుల దందా అరికట్టాలి

టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్

రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాలు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రైవేట్,కార్పొరేట్ సంస్థలు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని, అధిక ఫీజుల దోపిడిని తక్షణమే అరికట్టాలని విద్యాశాఖ అధికారులకు ఆయన కోరారు.బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాల తీరును ఆయన తప్పుపట్టారు.అదేవిధంగా ఒక్కో విద్యార్థికి కేవలం అడ్మిషన్ ఫీజు పేరుతో దాదాపు 2000 నుంచి 3000 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.త్వరలోనే టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని తల్లిదండ్రులకు కూడా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని పోలి శివకుమార్ తెలియజేశారు.లక్షలాది రూపాయల ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాలు ఫీజుల రూపంలో ఆర్థిక దోపిడీ చేస్తున్న ఫలితాలలో మాత్రం ఫలితం శూన్యం అని,ప్రైవేట్, కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో రాణిస్తున్నాయన్నారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు కూడా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాలయాలపై అడ్మిషన్ ఫీజుల పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న విద్యాలయాల పై అడ్డుకట్ట వేయాలని కోరారు.

నేడు వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి పిలుపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టే చర్యలలో భాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జూన్ నెల 12వ తేదీ కడప పర్యటన చేపట్టారని విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ పర్యటనలో జిల్లాలోని సమస్యలు తెలుసుకుని జిల్లా కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అహ్మదాబాద్ తీర్మానంలో పొందుపరిచిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయనున్నారు. కడప నగరంలోని ఐ.ఎం.ఏ. హాలు నందు గురువారం మధ్యాహ్నం 3 నుండి 5 వరకు జరుగు సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్, డిపార్ట్మెంట్స్, సెల్స్ ,జిల్లా మరియు నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పనిసరిగా పాల్గొని పిలుపు నిచ్చారు.

రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణి

విశాలాంధ్ర-వాల్మీకిపురం:రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధి సీఎం నారా చంద్ర బాబు నాయుడితోనే సాధ్యమని పీలేరు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వాల్మీకిపురం రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వ సబ్సిడీ వేరుశెనగ విత్తనాల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు వేరుశెనగ విత్తణాలు పూర్తి స్థాయిలో అందజేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రజల సమస్యలన్నింటిని పరిష్కరించేలా కృషి చెయ్యడం జరుగుతోందన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ మన మండలానికి కె6 రకం విత్తనాలు 383 క్వింటాళ్లు నారాయణి రకం విత్తనాలు 870 క్వింటాళ్లు టిసిజిఎస్ రకం విత్తనాలు 99.9 క్వింటాళ్లు కేటాయించారన్నారు. రైతులు నారాయణ 1710 రూపాయలకు కే6 రకం 1674 రూపాయలకు కొనుగోలు చేయగలరని తెలియజేశారు ఈకార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, జిల్లా పార్టీ ఎస్. సి సెల్ అధ్యక్షులు వెంకటరమణ, నాయకులు చాకిరేపల్లి కృష్ణారెడ్డి, పీవీ నారాయణ, రాజేంద్రాచారి,శేషాద్రి రెడ్డి, పులి సత్యారెడ్డి, తెలుగు యువత చాను, రాష్ట్ర కురవసంఘం డైరెక్టర్ వల్లిగట్ల రమణ మురళి,కోసూరి రమేష్,సాధిక్, కేకే నాయుడు, కువైట్ బాబు, సయ్యద్ బాషా, జంషీద్, రామాంజులు రెడ్డి, ఆదినారాయణ, సాగుబడి ఆనందరెడ్డి నాగం వారి పల్లి పాండు ఓబులంపల్లి ఆనందరెడ్డి ,గాంధీపేట రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పీలేరు నుండి రాజంపేట బస్ సర్వీస్లను పెంచండి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : పీలేరు నుండి కేవీ పల్లి,సాని పాయ్ మీదిగా ఇప్పుడున్న బస్ సర్వీసులతోపాటు మరికొన్ని బస్ సర్వీసులను వేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ బుధవారం రాయచోటి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. వీటితోపాటు పీలేరు నుండి సుండుపల్లె మీదుగా వీరబల్లెకు కొన్ని బస్ సర్వీసులు నడపాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ రహదారిలో ఎక్కువ గ్రామాల ప్రజలు అనునిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. ఇప్పుడు తిరుగుతున్న బస్సులు కూడా పూర్తి రద్దీగా ఉంటున్నాయని వారన్నారు. తక్షణమే బస్సు సర్వీస్ లను పెంచి ప్రయాణికుల ఇబ్బందులను కాపాడాలని వారన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

ఖరీఫ్ పంటలకు అవసరమగు సలహాలు సూచనలు

ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నకుమార్

విశాలాంధ్ర-చెన్నూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పథకాలపై నిధులు అవగాహన పెంచుకోవాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నకుమార్ పేర్కొన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు మండల పరిధిలోని బయనపల్లి, రామణపల్లి గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం 14వ రోజు చేశారు. డాక్టర్ రత్నాకుమార్ ప్రధాన శాస్త్ర వేత్త భారత నూనె గింజల పరిశోధన సంస్థ వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తలతో రైతుల ప్రత్యక్ష సంభాషణలను, వారికి ఖరీఫ్ పంటకాలం ముందు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి 700 జిల్లాలలో రెండువేల కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వరి లో మేలైన రకాలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి, వేరుశనగ లో రకాలు పోషక యాజమాన్యం, సూక్ష్మ నీటి ద్వారా సాగులో సాంకేతికత మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినకార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య భూసార పరీక్షల ప్రాముఖ్యత మరియు వాటినీ అనుసరించి ఎరువుల యాజమాన్యం, వరిలో పొటాషియం వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి, కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై అవగాహన, పురుగు మరియు తెగుళ్ల యజమాన్యం పై అవగాహన కల్పించడం జరిగింది.డాక్టర్ అంకయ్య రైతులు అధిక రాబడి వచ్చేలా పెట్టుబడి తగ్గించేలా చిన్న పాటి మెలుకువలు, నేల సమతుల్యతను పెంచేలా పచ్చిరొట్ట పైర్లు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల గురించి తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉద్యాన కళాశాలడా వెంకట సుబ్బయ్య తమలపాకు, కూరగాయల సాగు గురించి వివరించారు. డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి పశుగ్రాసాల పెంపకం గురించి, పోషక యాజమాన్యం గురించి, గొర్రెల మేకల పెంపకం వ్యాధులు, కోళ్లల్లో వ్యాక్సినేషన్ షెడ్యూల్ను వివరించారు. పశువిభాగానికి సంబంధించిన జాతీయ పథకాల గురించి టీకాల గురించి మరియు లింగ నిర్ధారిత వీర్య పథకం గురించి రైతులకు తెలియజేశారు. డా.కే సాయి మహేశ్వరి, శాస్త్రవేత్త (సేద్య విభాగం) వరి, నువ్వులు వంటి పంటలలో కలుపు యజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త సలహాలతో అధిక రాబడి వచ్చేలా ముందుకు సాగుతామని మరియు కొన్ని రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, సర్పంచ్ తుంగ చంద్ర శేఖర్ యాదవ్, గ్రామీణ వ్యవసాయ అధికారులు సాయి, సునీల్, ఆత్మ బిటిఏం రాంకుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

మన అంగన్వాడీ పిలుస్తోంది

విశాలాంధ్ర-వాల్మీకిపురం : వాల్మీకిపురం మండల అంగన్వాడీ కార్యాలయం ఆవరణలో పంచాయతీల అంగన్వాడీ ఆయాలు కార్యకర్తలు అంగన్వాడీ కార్యాలయం నుండి గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సీడిపిఓ భారతి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరిగే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం అన్ని పంచాయతీలలో అట్టహాసంగా ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన బుక్స్ మెటీరియల్స్ వివిధ వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రోహిణి కుమారి ప్రాజెక్టు లీడర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రవాణా అధికారి డి.అశోక్ ప్రతాప్ సూచనల మేరకు, బుధవారం రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డు జంక్షన్లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకం ప్రాముఖ్యత, రోడ్డు సిగ్నల్స్ వాడకం, ఇతర రోడ్డు భద్రతా జాగ్రత్తలను ద్విచక్ర వాహనదారులకు వివరించారు. అతి వేగంగా, ట్రిపుల్ రైడింగ్ చేసినందుకు విధించాల్సిన జరిమానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బి. సుబ్బరాయుడు, జె. అనిల్ కుమార్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, ఎం.అజయ్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, ట్రాన్స్పోర్ట్ హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియా నిర్మూలన

విశాలాంధ్ర-తొండూరు: ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియాను నిర్మూలించవచ్చని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య పేర్కొన్నారు. తొండూరు మండలం మల్లేల గ్రామంలో బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ 2030 సం.. నాటికి భారత దేశం నుండీ మలేరియా వ్యాధిని నిర్మూలించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం. మురికి నీటిని ,చెత్త,చెదారం సరైన ప్రణాళిక ద్వారా నిర్మూలించడం. నీటి నిల్వలు లేకుండా డ్రైడే ఫ్రైడే పాటించడం, దోమ తెరలు వాడటం అలౌట్ లాంటివి వాడుకోవడం ,రాత్రిపూట వేపాకు పొగబెట్టం లాంటివి చేయాలన్నారు. ప్రాణాంతక మలేరియా వ్యాధి నుండి రక్షించుకోవడం మన కర్తవ్యమని, అలాగే మలేరియా రహిత గ్రామం మన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీహెచ్వో సోమేశ్వరీ, హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్,వరలక్ష్మి, ఆశాలు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన ప్రచార పోస్టర్లను విడుదల : జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జూన్ 14వ తేదీన రక్త దాతల దినోత్సవం సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీముల్లా తయారు చేసిన రక్తదాన పోస్టర్ ల ను వారి కార్యాలయాలలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ జిల్లా ఎస్టీయు అధ్యక్షులు ఇలియాస్ భాష విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానము చేయడానికి ముందుకు రావాలని మన కడప జిల్లాను రక్త దాతల జిల్లాగా పేరు తేవడానికి కృషి చేయాలన్నారు, మంచి ఆరోగ్యవంతులు మూడు నెలలకు ఒకసారి రక్త దానం చేయొచ్చని ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానమని వారన్నారు ఈ కార్యక్రమంలో రూటా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, అఫ్జల్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి పట్టణంలో నిత్యం అనేక మంది బాల కార్మికులు విద్యను, బాల్యాన్ని వదులుకొని చెత్తకుప్పల పక్కన జీవనాన్ని కొనసాగిస్తున్న పరిస్థితిని రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో ఉందని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. ఈ విషయాన్ని బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బాల కార్మికులు తమ జీవనోపాధి కోసం శ్రమిస్తూ, పాఠశాలలు దూరంగా ఉండడం తీవ్రంగా కలచివేస్తోందన్నారు. సమాజ భవిష్యత్తైన ఈ పిల్లలను తక్షణమే గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విషయంలో సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం నేరమని గుర్తు చేశారు. ప్రభుత్వమే ముందడుగు వేసి, బాలల హక్కులను రక్షించాల్సిన బాధ్యత వహించాలన్నారు.

ఇష్టానుసారంగా జేసిబితో చెరువుల్లో మట్టి త్రవ్వకాలు..?

పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు

రెవెన్యూ అండదండలతోనే చెరువు మట్టి తరలింపు

విశాలాంధ్ర - వీరబల్లి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని తాటి గుంటపల్లె సమీపాన పిచ్చిగుంట పల్లె వద్ద గల చెరువులో గత రెండు మూడు రోజులుగా మట్టిని జెసిబితో వందలాది ట్రిప్పులు పొలాలకు తోలుకొంటూ చెరువుల్లో పెద్ద పెద్ద గుంతలు పెడుతున్నారంటూ ఆ గ్రామ ప్రజలు వాపోయారు. చెరువులో మట్టి కొన్ని ట్రిప్పులు ఇంటి అవసరాలకు తోలుకుంటేనే ఎలాంటి చర్యలు తీసుకుంటారో రెవెన్యూ అధికారులు అందరికీ తెలిసిందే. కానీ వందలాది ట్రిప్పులు గత కొన్ని రోజుల నుంచి పొలానికి తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండడంపై ఆంతర్యం ఏమిటి అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఆ గ్రామ వీఆర్వో, వీఆర్ఏ ఉన్నప్పటికీ మట్టి తరలిస్తూనే ఉండడంతో ఇక వారిపై చర్యలు తీసుకునేది ఎవరు అంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు. చెరువుల్లో ఇలాంటి పెద్ద పెద్ద గుంతలు పెడితే వర్షాకాలంలో నీరు వచ్చినప్పుడు చెరువులోకి పశువులు నీళ్లు తాగేదానికి వెళ్లినప్పుడు పెద్ద గుంతలలో పడి చనిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంతం ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా చెరువుల్లో ఉన్నటువంటి వండ్రు మట్టిని సతవైన మట్టిని తీసుకెళ్లడం వల్ల తమ పొలాలకు వర్షాకాలంలో నీరు వచ్చినప్పుడు ఆ సతవ ఉండదని వారు వాపోతున్నారు. ఇదంతా కేవలం రెవిన్యూ అండదండలతోనే జరుగుతుందని లేనట్లయితే గ్రామ విఆర్ఓ, వీఆర్ఏ ఎందుకు పట్టించుకోలేదంటూ సమీప గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వందలాది ట్రిప్పులు మట్టిని తీసిన జెసిబిని సీజ్ చేయడమే కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వీఆర్వో వివరణ...చెరువులో మట్టిని తీసి పొలాలకు తోలుతున్నారంటూ ఆ గ్రామ వీఆర్ఓ సాగర్‌ను వివరణ కోరగా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తమకు తెలియదని తాము కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చి కొద్దిసేపు అయిందని అలా మట్టిని తరలిస్తూ ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.

కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మీడియాపై దాడులు

విశాలాంధ్ర-రాయచోటి:వెన్నుపోటు దినం సక్సెస్-ప్రజల్ని డైవర్ట్ చేయాలని కూటమి ప్రభుత్వం కుట్ర అని వైయస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం మితిమీరిపోతున్నది. మహిళలు, చిన్నపిల్లల మానప్రాణాలు తీస్తున్న నిద్ర వ్యవస్థలో చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు. ఇవన్నీటిని డైవర్షన్ చేయడానికి డైవర్స్ పాలిటిక్స్ చేస్తున్న చంద్రబాబు జూన్ 12 అమ్మకు వందనం ఇవ్వలేదని, అన్నదాత సుఖీభవా, విద్యార్థులకు ఫీజు మెంట్, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి మహిళకు నెలకు 1500, మహిళలకు ఉచిత బస్సు, బీసీలకు 45 సంవత్సరాలకే పెన్షన్, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా డైవర్ట్ చేస్తున్నారన్నారు. జగన్ లక్షల కోట్లు దోచేశారని జడ్జి ఆధారాలు అడిగితే లేవని అంటున్నారన్నారు. ఇకనైనా రాష్ట్రంలో మహిళలపై దాడులను అరికట్టి చిన్నపిల్లలను మానప్రాణాల తీస్తున్న వారిని కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు గువ్వల బుచ్చిబాబు హజ్రత్ ఖాదరవల్లి పాల్గొన్నారు.

రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రైతు సోదరులు శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించి మెరుగైన దిగుబడులు సాధించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం మంత్రి రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈసారి వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందన్నారు. రైతులు ఆయా నేల స్వభావాన్ని బట్టి ఏ ఏ పంటలు సాగు చేయాలి అనే అంశాలపై సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందని రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని మంత్రివర్యులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర-రామాపురం : నియోజకవర్గంలో మారుమూల గ్రామాలలో సైతం తాగునీటి సమస్య పరిష్కారానికి తమ మొదటి ప్రాధాన్యతని మంత్రి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నాడు మండలంలోని గువ్వల చెరువు కాలనీలో బుధవారం ఆయన వాటర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గువ్వల చెరువు కాలనీలో తాగునీటి సమస్యపై ప్రజలు తమ దృష్టికి తేవడంతో వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ వేయించి పైపులను బిగించి వాటర్ స్కిన్ ప్రారంభించమన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా మారుమూల గ్రామాల సైతం తాగునీటి సమస్య లేకుండా చేయడం మొదటి ప్రాధాన్యత ప్రభుత్వం సైతం తాగునీటికే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం ఆయన కాలనీలోని ఇటీవల మృతి చెందిన చీకటి రామప్ప నాయుడు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు వారి పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్నారని తెలుసుకొని వారి విద్యకు కావలసిన ఆర్థిక సాయం సాయం చేస్తా అన్నారు కుటుంబం అవసరాల కోసం 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు హరినాథ్ అజీమ్ కార్యకర్తలు కాలనీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఇరువులమ్మ దేవత చల్లని చూపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలి - లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రామాపురం గ్రామదేవత ఇరులమ్మ చల్లని చూపులతో ఈ ప్రాంతంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి సస్యశ్యామలంగా ఉండాలని నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు రాష్ట్రమంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని హసనాపురం పంచాయతీ పప్పి రెడ్డి గారి పల్లె సమీపంలో ని ఇరువులమ్మ దేవత ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భోజనశాలను ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం ప్రసక్తి గూర్చి అర్చకులు గ్రామస్తులు తెలియ చేశారని గ్రామదేవత ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని పూజలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు ముందుగా ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంలో స్వాగతం పలికారు పార్టీ శ్రేణులు గాజమాలతో సన్మానించారు కార్యక్రమంలో పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతామందిరంలో భగవద్గీత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని గీతామందిరంలో బుధవారం భగవద్గీత పఠనం ప్రారంభించారు. జేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. భగవద్గీత 13వ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగం ప్రసవించారు. కార్యక్రమంలో నార్పల బయన్న, నారాయణప్ప,గీతా మందిరం కమిటీ సభ్యులు అధ్యక్షులు తెరా పుల్లారెడ్డి, కార్యదర్శి చిన్న ఆంజనేయులుపాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-కలికిరి : సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని మమతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతి, వైస్ చైర్మన్ సనావుల్లా, మండల కన్వీనర్ నిజాం, బీసీ యువ నాయకులు సుబ్బాల దినకర్, హాజరైనట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని కార్పొరేషన్ల రుణాలు కూడా మంజూరు చేసిందని తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయడం కూడా ఒక భాగమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నారాయణ రెడ్డి, వైజాగ్ భాష రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరు డిపో బస్సు సర్వీస్ ను వీరబల్లికూ నడపాలని వినతి

విశాలాంధ్ర - సుండుపల్లె : పీలేరు నుండి కేవీపల్లి, సానిపాయ్ మీదు గా రాజంపేటకు ఇప్పుడున్న బస్సు సర్వీసులతో పాటు ఆదనపు మరికొన్ని బస్ సర్వీసులను వేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ బుధవారం రాయచోటి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాముకు వినతిపత్రం అందజేశారు. వీటితో పాటు పీలేరు నుండి సుండుపల్లె మీదుగా వీరబల్లెకు కొన్ని బస్‌ల సర్వీసులు నడపాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ రహదారిలో ఎక్కువ గ్రామాల ప్రజలు అనునిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. ఇప్పుడు తిరుగుతున్న బస్సులు కూడా పూర్తి రద్దీగా ఉంటున్నాయని వారన్నారు.

ఉప ఖజానా అధికారిగా బాధ్యతలు చేపట్టిన ప్రమీల

విశాలాంధ్ర- ముద్దనూరు :స్థానిక ఉప ఖజానా కార్యాలయం అధికారిగా ప్రమీల మంగళవారం భాద్యతలు చేపట్టారు. ఆమె అన్నమయ్య జిల్లాలోని వాయల్పాడు మండలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. కార్యాలయం సీనియర్ అకౌంటెంట్ గా. చంద్ర,జూనియర్ అకౌంటెంట్ గా ప్రసాద్ రెడ్డి విధుల్లో చేరారు. అనంతరం ప్రమీల మాట్లాడుతూ పెన్షనర్లు,ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు సంబంధించిన జీతాలు,బిల్లులు పెండింగ్ లేకుండా సకాలంలో అందేలా చూస్తామన్నారు. ఇక్కడ ఎస్టిఒగా పని చేస్తున్న డేవిడ్ కడప జిల్లా కార్యాలయానికి వెళ్లారు.

పిల్లలు పనుల్లో కాదు, బడుల్లో ఉండాలి

విశాలాంధ్ర- ముద్దనూరు : పిల్లలు పనుల్లో కాదు, బడుల్లో ఉండాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు ఎల్.పావని,శశిధర్ రెడ్డి తెలిపారు. శిశు సంక్షేమ,మహిళాభివఅద్ది శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బాల కార్మికులను గుర్తించేందుకు మండల కేంద్రంలోని దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పిల్లలను పనిలో చేర్చుకోవడం చట్టరిత్యా నేరమని,బాల కార్మికులను పనిలో చేర్చుకోకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానిపై కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఒక దుకాణంలో బాల కార్మికుడిని గుర్తించి సంబంధిత యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి.మహేష్,ముద్దనూరు సచివాలయం మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి,ఎస్జీఓ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

కోదండ రామస్వామి ఆలయానికి వితరణ

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లిమేజర్ గ్రామపంచాయతీ. అరవ పల్లెలో వెలిసిన శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ అభివృద్ధికి పునగాని సుబ్బనరసయ్య జ్ఞాపకర్తం వారి కుమారులు పునగాని అంజన్ కుమార్ యాదవ్, పునగాని గుణ యాదవ్ లు 20116 - రూపాయలను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, గంప సుధాకర్ గారు, నడివీధి సుధాకర్ , మహేష్ , ఆకుల చలపతి , గురువుగారి వాసు, ఆలయ ప్రధాన అర్చకులు సరస రవికుమార్ శర్మ గారు, , పునగాని గుణ యాదవును సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు

మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

సిమెంట్ రోడ్డు డ్రైనేజ్ కాలువ పనులను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-సంబేపల్లె: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సిమెంటు రోడ్లు, తాగునీటి వసతి,డ్రైనేజ్ కాలువలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారాయణరెడ్డిగారి పల్లె పంచాయతీలోని యర్రగుంట్లలో 15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు పనులు నాణ్యతగా చేశారని, కాంట్రాక్టర్ మల్లికార్జున నాయుడుని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. అలాగే హిందూ ముస్లింల స్మశాన వాటికలకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు మంజూరు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు కూడా వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, టిడిపి నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి, సహదేవ రెడ్డి, వంగిమళ్ల శివ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి, గోళ్ల వెంకటేష్ నాయుడు, కందిశెట్టి కృష్ణయ్య నాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురైన భాధితునికి చేయూత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని ఎస్టీ కాలనీకి చెందిన మునెయ్య విద్యుత్ ఘాతానికి గురై కుడి చెయ్యి, కాలివేళ్ళు పొగొట్టుకుని కుటుంబ పోషణ బరువై ఆర్ధిక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు సిఎస్ సౌభాగ్య మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి జాతీయ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖరీదైన ఆహర వస్తువులు అందజేసి మునెయ్య కుటుంబంలో వెలుగు నింపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఉడుత భక్తిగా ఆదుకోవాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. పుడతానే అందరూ ధనవంతులు కాదు,కాల పరిస్థితుల దృష్ట్యా అనుకోని సంఘటనలు జరిగి కుటుంబ పరిస్థితులు మారాతాయన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక ఆక్రమణానికి అధికారులు అడ్డుకట్ట

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న స్మశాన స్థలాన్ని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె పొలంలో సర్వేనెంబర్ 464 మొత్తం 10 ఎకరాల ఐదు సెంట్లు భూమిని గతంలో స్మశాన వాటిక కేటాయించిన స్థలంలో కొంతమంది ఆ భూమిని ఆక్రమించడంతో 2017 కోర్టును ఆశ్రయించి కోర్టులో స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలంగా తీర్పు వచ్చినట్లు అప్పటినుండి ఎంతమంది అధికారులు వచ్చిన ఆ స్థలం జోలికి వెళ్లకపోవడంతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠంలో జరుగుతున్న భూకబ్జాలపై అసెంబ్లీలో పలుమార్లు చర్చించడంతో ఆయన చొరవతో జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ప్రత్యేకంగా దృష్టి పెట్టి భూకబ్జాలపై అడ్డుకట్టను బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ భూ కబ్జాల పైన ప్రత్యేకంగా చొరవ చూపించారు. అందులో భాగంగానే సర్వే నెంబర్464 స్థలాన్ని బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి తహశీల్దార్ రాజ నరసింహ నరేంద్ర డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్ సిబ్బందితో కలిసి స్మశాన వాటిక చుట్టూ హద్దులను ఏర్పాటు చేసి పది ఎకరాల ఐదు సెంట్లు స్వాధీనం చేసుకున్నారు. పలుమార్లు కమ్యూనిస్టు పార్టీలు, వివిధ పార్టీల నాయకులు స్థానిక ప్రజలు స్మశాన వాటిక స్థలంపై అనేకమార్లు ఉద్యమాలు పత్రికల్లో ప్రకటనలు కూడా వచ్చాయని

స్థానిక శాసనసభ్యులు అధికారులు చొరవతో పోలీస్ బలగాలతో మైదుకూరు డి.ఎస్.పి ఆదేశాలతో సీఐలు శివశంకర్, రమణారెడ్డి పరిరక్షణలో స్మశాన వాటిక స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బోర్డులు ఏర్పాటు చేసుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పోలీసులు అధికారులు మధ్య రైతు చర్చలు

అదేవిధంగా 464 సర్వే నెంబర్లు లోభూముల సాగుచేసిన రైతు కుటుంబానికి న్యాయం చేస్తామని అధికారులు కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ బలగాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అమరావతిపై విషం చిమ్మడం దారుణం

మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: రాష్ట్రానికి కీలకమైన రాజధానిని నిర్మించేందుకు తమ భూములను త్యాగం చేసిన అమరావతి రాజధాని ప్రజలను కీర్తించాల్సిన తరుణంలో వారిని కించపరిచేలా మాట్లాడడం అత్యంత దారుణం అని అట్లూరు మండలం సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు బోవిల్ల నందగోపాల్ రెడ్డి అన్నారు. సాక్షి ఛానల్ డెబిట్ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించని వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావు తీరు అత్యంత దారుణం గా ఉన్నాయని ఆయన అన్నారు. రాజధాని మహిళలను కించపరిచేలా మాట్లాడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొదటినుంచి వైసీపీ పార్టీ రాజధాని అమరావతిపై విషం చిమ్ముతుందని ఆరోపించారు. గతంలో వారి హయాంలో మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చి పూర్తిగా అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాజధానిని తిరిగి నిర్మాణం దిశగా తీసుకెళు న్నారన్నారు. కేంద్ర సహకారంతో త్వరితగతిన నిర్మాణం జరుగుతుందని ఇది ఓర్వలేక వైసీపీ నేతలు కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.

సాదు సత్రం జరుగుతున్న పనులు నిలిపివేత.!

ఎండోమెంట్ అధికారులు ఫిర్యాదు..పనులను ఆపిన పోలీసులు

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ సమీపంలో ఉన్న కోట్ల రూపాయలు సాధు సత్రాన్ని కొంతమంది సత్రం వారి పేరుతో ఉందని వాదనలతో జరుగుతుంది. అయితే ఎండోమెంట్ అధికారులు సాధుసత్రంతో ఉందని ఇద్దరు మధ్యలో వాదనలు జరుగుతూ ఇటీవల పనులను షాపింగ్ కాంప్లెక్స్ రూములను ప్రారంభించడంతో మైదుకూరు శాసనసభ్యులు దృష్టికి గ్రామస్తులు గ్రామ పెద్దలు తీసుకెళ్లడంతో జరుగుతున్న పనులను ఆపివేయడం జరిగింది. అయితే మళ్లీ పనులను ప్రారంభించడంతో ఎండోమెంట్ అధికారులు సాధుసత్రం అనే పేరుతో ఉందని అధికారుల వాదనతో కొద్దిరోజులుగా పనులు నిలిపివేయడం జరిగింది. నిన్నటి రోజున రాత్రి సమయంలో రూములకు షట్టర్ వేయడం రూములకు ప్లాస్టింగ్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయడంతో బ్రహ్మంగారిమఠం ఎస్ఐ సెలవు పైన వెళ్లడంతో మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ వారి ఇద్దరి వాదనలను విని పనులను నిలిపివేయాలని తెలిపినట్లు సమాచారం.

ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం : ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం శెట్టిగుంట గ్రామం నుండి గణేష్ ఘాట్ వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూపానందరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికలలో చారిత్రాత్మక తీర్పు ఇచ్చి గెలిపించారు,వారి ఆశల్ని ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. నియోజవర్గ అబివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని కొనియాడారు.కోట్లాది రూపాయలతో అబివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కూటమి నాయకులు అందరూ కష్ట పడాలి, టీం వర్కుగా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు.సమిష్టి కృషి వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిస్తామన్నారు.ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పంచాయితీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు నీలకంతయ్య, క్లస్టర్ ఇంఛార్జి నాగినేని వెంకటరమణ,తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి,అకేపాటి సుకుమార్ రెడ్డి,ఎస్ వి గోపాల్,సాలాపక్షి చంద్రశేఖర్, మునిపెంచల్ రెడ్డి, కంచిరాజు రామరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బందిపై దాడి

విశాలాంధ్ర- పీలేరు :-ప్రభుత్వ ఆసుపత్రి నందు విధులు నిర్వహి స్తున్న సెక్యూరిటీ తుమ్మల ధరణి కుమార్ పై దాడి చేసిన మహేష్ ను వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి నందు విధులు నిర్వహిస్తున్న క్రింది స్థాయి సిబ్బందికి రక్షణ కల్పించాలని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ మరియు శానిటేషన్ వర్కర్స్ డిమాండ్ చేశారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉదయం విధినిర్వహణలో ఉన్న సెక్యూరిటీ తుమ్మల ధరణి కుమార్ పై దాడి చేసిన మహేష్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని సెక్యూరిటీ గార్డ్స్ మరియు శానిటేషన్ వర్కర్స్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న తుమ్మల ధరణి కుమార్ ను పరామర్శించారు.వారు మాట్లాడుతూ హాస్పిటల్ ఆవరణంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును తీవ్వాలని సెక్యూరిటీ ధరణి కుమార్ మహేష్ అనే వ్యక్తిని అడిగినందుకు దాడి చేసి తీవ్ర పరుష పదజాలంతో దూషించడం చాలా బాధాకరమైన విషయమని అందుకు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి హాస్పిటల్ నందు విధులు నిర్వహించే క్రింది స్థాయి సిబ్బందికి రక్షణ కల్పించాలని లేనిపక్షంలో మేమందరం హాస్పటల్ నందు విధులు నిర్వహించలేమని ఈ సందర్భంగా జేశారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ వెంకటరమణ, ఖదీర్, గణేష్ రెడ్డి, అమ్మాజీ ,నిరూప లక్ష్మీ కుమారి, శిరీష, శానిటేషన్ వర్కర్స్ నాగరాణి, వరలక్ష్మి ,స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు అంజుమన్ కమిటీ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఉదయం 10గంటలకు నజీరుల్లా సాహెబ్ మైదానం నందు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు వీ.ఎస్ ముక్తియార్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముక్తియార్ మాట్లాడుతూ గురువారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరత్ సయ్యద్ అబుతురాబ్ షా ఖాద్రి(హల్‌కట్టా షరీఫ్), హజరత్ సయ్యద్ షా గౌస్‌పీర్ ఖాద్రీ సాహెబ్(ఆస్థాన్ ఏ గౌసియా, జమ్మలమడుగు), విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష, రిటైర్డ్ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్, సీఎం సురేష్ నాయుడు, ఇనాయతుల్లా, దాదాపీర్, ఇక్బాల్, అబ్దుల్ లతీఫ్ తదితరులు హాజరౌతున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా వీఎస్ ముక్తియార్, ఉపాధ్యక్షులుగా బొల్లవరం బాషా, జె.మహమూద్, సెక్రటరీగా ఖురైషి ఇలియాస్, కోశాధికారిగా వల్లూరు ఖాదర్‌వల్లి, సహాయ కార్యదర్శిగా యస్.యం.డి నజీర్, సహాయ కార్యదర్శిగా వి.బాబా బాషతో పాటు సభ్యులుగా 20మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు సబ్సిడీతో కూడిన వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు మండలం వేపులభైలు గ్రామ టీడీపీ నేతలు వసంతల రాజా, నారాయణ రెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు అన్నారు. బుధవారం సచివాలయ పరిధిలో ఖరీఫ్ సీజన్ లో రైతులకు నారాయణి, కె 6 మేలైన విత్తన కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాలడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలుపరుస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల పక్షపాతిగా, సకాలంలో నాణ్యమైన వేరుశనగ విత్తనాలు నారాయణి రూ. 1710, కె 6 రూ. 1674 ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సబ్సిడీ రూపంలో రైతులకు అందిస్తుందని ఆయన తెలిపారు.

వికసిత భారత్ - 2047 సాకారం దిశగా అడుగులు

20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

విశాలాంధ్ర-మదనపల్లె: 11 ఏళ్ల పాలనా కాలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన,పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్ప నతో ప్రపంచానికి భారత సామర్థ్యం చాటడం జరిగిందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ మరియు బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ప్రకటించారు.బుధవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భారత ప్రజలు మూడుసార్లు వరుసగా ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీపై అచెంచల విశ్వాసాన్ని చూపి గెలిపించాలని తెలిపారు.అంత్యోదయ స్ఫూర్తితో సామాజిక,ఆర్థిక,పారిశ్రామిక అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తిచేసి ఆత్మ నిర్భర వికసిత్ భారత్ 2047 వైపు దేశం పయస్తోందన్నారు.పహాల్గాం ఉగ్రదాడుల తర్వాత ప్రపంచానికి భారత్ సామర్థ్యం చాటామని వివరించారు

జిల్లా అభివృద్ధి పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదా. సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఐ ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కరపత్రాలను సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ, నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పాటై నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నోచుకున్న పాపాన పోలేదన్నారు. ప్రాజెక్టుల విషయంలో కానీ,పరిశ్రమలు,వ్యవసాయం,ఉపాధి పనులు,విద్యా,వైద్యం అన్నిట్లో కూడా అవకాశాలు ఉన్నంత మేరకు కూడా జిల్లా అభివృద్ధి కాలేదన్నారు. దశాబ్దాలకు గడుస్తున్న హంద్రీనీవా కాలువ పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని,గాలేరు నగరి కాల్వపనులు ప్రారంభం కాలేదని, తేగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించలేదని, వెలుగల్లు,జరికోన ప్రాజెక్టుల కుడి ఎడమ కాలవ పనులు వెంటనే పూర్తి చేయాలని,కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వే లైను పనులు ప్రారంభించాలని,మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తిచేయాలని,మదనపల్లి ప్రాంతంలో టమోటా ఆదారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మదనపల్లి నుండి రామసముద్రంకి, ఇటు నిమ్మనపల్లికి డబల్ రోడ్డును ప్రారంభించాలని,ఈ జిల్లాలో నెలకొన్న సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 23వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా సమగరాభివృద్ధి కోసం జరిగే ఈ ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల,దేవా,మస్తాన్,ముబారక్,చలపతి నాయుడు ఇంద్రాణి,జానకమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించడం మంచి పద్ధతి కాదు

విశాలాంధ్ర- పీలేరు: -"సాక్షి " కార్యాలయాలపై దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇది మంచి పద్ధతి కాదన్నారు. నిస్వార్థంగా తమ గళం తోనూ, కలం తోనూ సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తూ, చైతన్య పరుస్తున్న, పత్రికా కార్యాలయాల పై దాడి చేయడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇది ప్రజాస్వామ్య దేశం అని, ప్రజా స్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత, ప్రభుత్వాల భుజస్కందాల పై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వా మ్యాన్ని "ఖూని " చేయకుండా కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ప్రాణం ఉన్నంత వరకు నేను కమ్యూనిస్టునే

సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు:-నా ప్రాణం ఉన్నంత వరకు, అసలు చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు నేను కమ్యూనిస్టునే, నా జెండా ఎర్రజెండా, నా ఉద్యమం ప్రజా ఉద్యమం, కమ్యూనిస్టు పార్టీ అంటే నా ప్రాణ శ్వాస అని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీ. యల్. వెంకటేష్ అన్నారు. పీలేరు సి ఐ కమ్యూనిస్టు పార్టీ నాయకుడిని చెప్పుకునే టి యల్ వెంకటేష్ అన్నారాని, అందుకే తను కమ్యూనిస్టు పార్టీ నాయకునే ఈరోజు నుండి కాదుని 20 సంవత్సరాల నుండి కమ్యూనిస్టు గానే ఉన్నానని అయన పేర్కొన్నారు.గత 20 సంవత్సరాల నుండి ఎర్రజెండా నీడలోనే ఉన్నని ఇలాంటి అధికారులు ఎంతోమంది వచ్చారు ఈ పీలేరుకు పోయారు వారిని ఒక్కసారి తన గురించి అడిగి తెలుసుకోవాలని తెలిపారు. అంతేకానీ అనవసర విషయాలు మాట్లాడవద్దని అంత దమ్ము ధైర్యం ఉంటే అక్రమ దొంగ రేషన్ బియ్యాల గురించి తప్పు చేయలేదు రికార్డు ప్రకారమే వదిలేశానని తన మీద విచారణ చేయండి అని పై అధికారులకు తెలియజేసారని అందుకు చెప్పినట్టే మీ మీద తను నిరాధారణ ఆరోపణ చేస్తున్నాను అన్నావు కదా మరి నిరూపించుకోవాలని అయన తెలిపారు. అప్పుడు అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి అవి రేషన్ బియ్యం కాదు అని వదిలేశారు దీని గురించి మీ దగ్గర ఏమైనా సమాచారం ఉందా అంటే మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు అవి రేషన్ బియ్యం కాదు అని నేను చెప్పలేదు అని ఖరాఖండిగా తహసిల్దార్ తమతో చెప్పారని అన్నారు.ప్రజలందరూ గమనిస్తున్నారు. జరిగిన సంఘటన పైన విచారణ చేయండి.తమది నాది తప్పు ఉంటే అందరికీ బహిరంగ క్షమాపణ చెప్తామని చట్టపరంగా ఏ శిక్ష విధించిన శిరసా వహిస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి ఆశయాన్ని అందరం సాకారం చేద్దాం

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజికవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని అందరం కలిసి సాకారం చేద్దాం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వ వార్శికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నాడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవణంలో స్పెషల్ ఆఫీసర్, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో అన్ని శాఖల అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గడిచిన ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, రాబోయే నాలుగేళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పూర్తి చేస్తానని ఎమ్మెల్యే వరద పేర్కొన్నారు. అనంతరం పలు అభివృద్ధి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంపై నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి 164ఎమ్మెల్యే స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రోడ్ల భవణాల శాఖలో ప్రధానంగా పెన్నానదిపై హైలెలెల్ వంతెన నిర్మాణంను త్వరలో పూర్తి చేస్తామని, అలాగే కొర్రపాడు రోడ్డు, మైదుకూరు రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి జమ్మలమడుగు బైపాస్ రోడ్డు తదితర రోడ్లు నాలుగు వరుసల రోడ్డుగా విస్తరణ పనులు చేపట్టేందుకు అంచనాలు తయారు చేశామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తమ కూటమి ప్రభుత్వం పూర్తి చేసినందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, తహసీల్దార్ గంగయ్య, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు :డిఎస్పీ

విశాలాంధ్రద - రామసముద్రం: చట్టాన్ని ఎవరు చేతుల లోకితీసుకోవద్దని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర హెచ్చరించారు గడచిన మంగళవారం రామసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద ఒక కేసు విషయమై తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడిన విషయం విధితమే గొడవలు కారణమైన ఎర్రబోయినపల్లి శ్రీరాములపల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు బుధవారం అయిన రెండు గ్రామాలలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించాలని తెలిపారు ఇప్పటికే జరిగిన గొడవపై పూర్తిస్థాయిలో విచారణ ప్రారంభమైందని తప్పు చేసిన వారిని చట్టం శిక్షిస్తుంది చెప్పారు ప్రజల సమన్వయం పాటించాలని చెప్పారు కార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారాయణ ఇన్చార్జి ఎస్ఐ తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు

వైసీపీ నేతలకు అమ్ముడుపోయిన గోపవరం తాసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి : సిపిఐ డిమాండ్

(విశాలాంధ్ర - కడప : బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండల కేంద్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో వారి అనుయాయులు ప్రభుత్వ బంజరు భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించగా దాన్ని కాపాడి పేదలకు పంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాట నిర్వహించి ప్రతి నిరుపేదలకు గూడు కల్పిస్తే నేడు గోపవరం తాసిల్దార్ గా ఉన్న త్రిభువాన్ రెడ్డి మండలంలోని వైసీపీ నాయకుల నుండి పది లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని వారికి అనుకూలంగా పట్టాలు ఉన్నాయని చెప్పి పేదలపై ఈరోజు జూలం ప్రదర్శిస్తూ మహిళలను చూడకుండా వారి వంటిపై చేతులు వేస్తూ అడ్డుకున్న మహిళలను కారుతో తొక్కించే ప్రయత్నం చేసినటువంటి ఎమ్మార్వో ను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ డిమాండ్ చేశారు... గూడు లేని నిరుపేదలకు అండగా నిలిచినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ పైన కక్ష సాధిస్తున్న ఎమ్మార్వో తీరు సరైంది కాదని పైకి మాత్రం నేను చాలా నిజాయితీపరుడు అని చెబుతున్నప్పటికీ తన అన్యాయులతో వీఆర్వో లతో దందా మొదలుపెట్టి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కోట్లాది రూపాయలు సంపాదించారని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారని దానికి పరాకాష్ట పట్టణంలోని కాఫీ కేఫ్ లో లంచాల ముఠా తీసుకున్నారని సుమన్ టీవీలో ప్రత్యక్షంగా చూసిన సంఘటనలు ఉన్నాయని ఈ తాసిల్దార్ వచ్చిన తర్వాత భూ కబ్జాల పరంపర కొనసాగుతున్నదని తన మండల కార్యాలయానికి అతి సమీపంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాడి జోలికి పోకుండా నేడు పేదవాడు కష్టంతోవేసుకున్న నిర్మాణాలను జెసిబి తీసుకొచ్చి కూలగొడతానని మీ పై అక్రమ కేసులు బన ఇస్తానని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఈ తాసిల్దార్ కి పులివెందుల ప్రాంతంలో అధికార పార్టీ నాయకుల యొక్క అండదండలు ఉన్నాయని వారు స్వయంగా నా బంధువులని చెప్పుకొని పూట గడుపుతున్నాడని తక్షణమే ఈ అవినీతి అన్యాయపు తాసిల్దారు తక్షణం సస్పెండ్ చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో రేపటినుండి ఆందోళనను చేస్తామని హెచ్చరించారు ఈ తాసిల్దార్ కోర్టులో పెండింగ్లో ఉన్న స్థలాలకు ఎన్వోసీలు ఇచ్చిన మాట వాస్తవం కాదా ?ఆన్లైన్లో పేర్లు ఎక్కిస్తామని వీఆర్వోల వద్ద నుండి డబ్బులు రాబట్టడం నిజం కాదా? ఇలాంటి అవినీతి అధికారులను ప్రోత్సహిస్తే ఉన్నతాధికారులకు కూడా చెడ్డ పేరు వస్తుందని తక్షణమే ఈ గోపవరం తాసిల్దార్ ట్రిబువన్ రెడ్డి పై కరపత్రాలు పోస్టర్లు కూడా వేస్తామని ఇప్పటికైనా పేదల పట్ల నిష్పక్షపాతంగా పనిచేస్తే మునగర ఉంటుందని అలా కాకుండా అధికార పార్టీ నాయకుల యొక్క అండదండలు ఉన్నాయని గ్రీనింకి పెన్ను తన చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని పిపి కుంట కాలనీలోని పేదల జోలికి వస్తే చావడానికి అయినా సిద్ధపడతాం కానీ అక్కడి నుంచి ఒక్క అంగుళం కూడా బయటికి రమ్మని ఆయన తెలిపారు.... ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పెంచలయ్య భూ పోరాట కమిటీ ఇన్చార్జి పివి రమణ కార్యదర్శి వెంకటయ్య ఓబులేసు గురయ్య లక్ష్మమ్మ ఓబులమ్మ శివ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతుకు సన్మానం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బీదవాళ్ల పల్లెలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి బుధవారం సీజన్ కు ఆసన్నమైనటువంటి ఏరువాక పౌర్ణమి శుభ సందర్భంగా అనే రైతుకు ఎద్దుల బండి తో శంకరయ్యకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంలో రైతులతో ముఖాముఖి సమావేశం ఆయన మాట్లాడుతూ ఆసన్నమైంది ఈ ఖరీఫ్ సీజన్ కు కావలసినటు వంటి రైతులకు విత్తనము కాని అదే విధంగా దానికి సంబంధించిన ఎరువులు గాని రైతులకు ఇబ్బంది లేకుండా 90%తో సబ్సిడీలు మంజూరు చేసి ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా కాపాడే బాధ్యత అధికారులైన నాయకులైన కాపాడాలని ఆయన అన్నారు. మామిడి తోటలు కూడా కేవలం పది రూపాయలు రైతుకు దక్కకుండా పోవడం అనేది రైతు దురదృష్టమని కూటమి ప్రభుత్వం రైతుల పైన దయాదాక్షణలోంచి రైతుకు సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు కల్పించి రైతుకు ఇన్సూరెన్స్ గానీ, ఇన్పుట్ సబ్సిడీ గానీ,అన్నదాత సుఖీభవ కానీ అన్నీ కూడా టయానికి విధంగా రైతులకు సహరించాలని ఆయన ప్రభుత్వాలకు తెలియజేశారు జిల్లాలో ఉండబడినటువంటి కొన్ని బ్యాంకులు మాత్రమే పావలా వడ్డీ జమచేసి రినీవోలు చేస్తున్నారు మరి కొన్ని బ్యాంకులు పావలా వడ్డీ పక్కన పెట్టి వడ్డీలు కట్టేసుకుంటూ ఇష్టానుసారంగా జరుగుతున్నాయి ఇటువంటి కూడా జిల్లాలో ఉండబడినటువంటి లీడ్ మేనేజర్ గారు ఎక్కడెక్కడ ఏం జరుగుతా ఉంది అని పరిశీలన చేసి రైతులకు ఇబ్బంది లేకుండా బ్యాంకుల్లో సదుపాయం కల్పించి సకాలమైన టయానికి వారిని కాపాడే బాధ్యత అధికారుల పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు చిన్న రాయుడు నాగమణి నాగేంద్ర మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరు శనగకాయలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గాలివీడు : ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరు శనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పార్థ సారథి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూలి కుంట సచివాలయంలో వ్యవసాయ సహాయకురాలు బెబీ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరు శనగ కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకురాలు మాట్లాడుతూ నలభై శాతం సబ్సిడీతో వేరుశనగ కాయలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. నారాయణి రకం 30 కేజీల బస్తా రూ.1710 కే.6 రకం 1674 రూ.లకు వేరు శనగ కాయలను ఇస్తున్నామన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు కలిగిన రైతుకు ఒక్కక్కరికి రెండు బస్తాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు నాగేశ్వర రావు, కొండా రెడ్డి, ప్రభాకర్ నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, యువగళం సభ్యులు సాయి ప్రసాద్ రెడ్డి, బూత్ ఇన్చార్జి శివ శంకర్, బిందు సేద్యపు సిబ్బంది రమేష్, రైతులు, పాల్గొన్నారు.

ప్రవేట్ పాఠశాల ఫీజుల దోపిడీని అరికట్టండి

విశాలాంధ్ర-గాలివీడు : మండల పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఫీజులు దోపిడీని అరికట్టాలని ఎంఈఓ నాగరాజును కలసి ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలంలో ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు యూనిఫామ్, బుక్స్, అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారన్నారు. కనీసం ఎంఈఓ మాటను సైతం లెక్క చేయని స్థితిలో కొన్ని యాజమాన్య పాఠశాలలు ఉన్నాయన్నారు. వేలకు వేల రూపాయలు పేద ప్రజల నుండి ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే జిల్లా విద్యా ఉన్నతాధికారులు స్పందించి పేద బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

దోమల నివారణకు ఏసీఎమ్ పిచికారి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి లోని పాలిటెక్నిక్ కాలేజ్ హాస్టల్, వేంపల్లి లోని ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహలలో సబ్ యూనిట్ అధి.కారి సిద్దయ్య ఆధ్వర్యంలో బుధ వారం దోమల నివారణ కోసం ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేశా రు. ఈ కార్యక్రమంలో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ మలేరియా నివారణ మాసోత్సవాలు సంద ర్భంగా ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు పులివెందుల డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ హాస్టల్‌లలో దోమల నివారణకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేశామన్నారు. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని పని సామర్థ్యం కలిగి ఉంటుందన్నారు. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త భాస్కర్, వీర నాగమ్మ, శైలజ పాల్గొన్నారు.

అపద్ధాల పాలనకు ఏడాది పూర్తి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కూటమి అపద్దాల పాలనకు గురువారంతో ఏడాది పూర్తయిందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 12 నాటికి రాష్ట్రం లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సరిగ్గా ఏడాది పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది కాలం లో ఏమున్నది గర్వకారణం అని విశ్లేషిస్తే అప్పులు, అపద్ధాలు,అత్యాచారాలు, అతిశయోక్తులు, ఆడంబరాలు కనిపిస్తాయన్నారు. ఈ ఏడాది కాలంలో 1,58,604 కోట్ల రూపాయల అప్పు చేసి ఆల్ టైమ్ రికార్డు సాధించిందన్నారు. అపద్ధాలు చెప్పడంలో అగ్ర స్థానంలో ఉందన్నారు. నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నిరుద్యోగికి నెలకు రు 3000 ఇస్తానని అపద్ధం చెప్పి ఇవ్వ లేదు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రు 15000 ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు. అన్నదాత సుఖీ భవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రు20,000 లు ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు. ఆడ బిడ్డ నిధి క్రింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని అపద్ధం చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు. యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు,50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. పాఠశాల విద్య లో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85రద్దు చేస్తామని చెప్పి ఇప్పటివరకు రద్దు చేయలేదు. ఈ ఏడాది కాలంలో మహిళలపై,బాలికలపై188 అత్యాచారాలు,అత్యాచార హత్యలు జరిగాయని వెల్లడించారు. ప్రభుత్వ తీరు చూస్తే అపద్దాల ప్రచారంతో కాలం గడిపిందని స్పష్టమవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: దివంగత డాక్టర్ వైయస్ పురుషోత్తమరెడ్డి కుమారుడు మైకేల్ సత్యానందరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పెద్ద కుమారుడు డాక్టర్ సత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో బుధవారం ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు గృహొపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందజేశారు. మైఖేల్ జ్ఞాపకార్థం సేవాకార్యక్రమం చేపట్టి, చేయూతనందించిన కడప డాక్టర్ సత్యానందరెడ్డి, ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరులకు ఏపీ. దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్రదర్ రఘుకర్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వాల్మీకి సంఘం నాయకులు అంబక పల్లె బాలుడు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం : ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర- మైలవరం : రైతు సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని జమ్మలమడుగు శాసనసభ సభ్యులు ఆదినారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని చిన్నకొమెర్ల గ్రామంలో ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ ఏరువాక కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందని రైతులందరూ కూడా వ్యవసాయ పనులకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీకి వేరుశనగ విత్తనాలు, మిరప మొదలగు విత్తనాలను సబ్సిడీ ధరకే అందిస్తుందని రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టాయని అందులో భాగంగా కిసాన్ క్రెడిట్ కార్డు లోన్లు గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ మొత్తంలో ఇస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులకు పంటలకు సంబంధించిన సలహాలను ఇచ్చారు. పంటలకు సంబంధించి రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, నాయకులు చే రెడ్డి చెన్నకేశవరెడ్డి, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని కెఎస్ అగ్రహారంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 8 లక్షల రూపాయలతో 160 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు అన్ని ప్రాంతాలలో దశల వారీగా సిమెంట్ రోడ్లు నిర్మిస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అబివృద్ధి లో వెనుకాడలేదన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అబివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయితీరాజ్ ఎఇ జగదీష్ ,రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో ప్రభుత్వ ఏడాది పాలన ఉత్సవం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు బైపాస్ రోడ్డు పక్కనే ఎస్ సి సి ఆర్ ఫంక్షన్ హాలులో నూతన ప్రభుత్వ వార్షికోత్సవ 2025 సందర్భంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లో భాగంగా పనుల ప్రారంభోత్సవం పనుల శంకుస్థాపనలు కార్యక్రమంలో బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్ర మోహన్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మైథిలి , ఆర్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, పాల్గొన్నారు. నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గురివి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, 15 వార్డ్ కౌన్సిలర్ రాధా కృష్ణ,మండలాల టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు, సుధాకర్ రెడ్డి, రమణా రెడ్డి, లక్ష్మి రెడ్డి, సుబ్బా రెడ్డి, భీమయ్య, బీజేపీ ఇంచార్జి మాచనూరు సుబ్బరాయుడు, జనసేన కృష్ణ మూర్తి కూటమి నాయకులూ, కార్యకర్తలు మరియు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను వెంటనే ఆపకపోతే ఉద్యమమే

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా పరిశ్రమల శాఖలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు సంబంధించి చోటుచేసుకుంటున్న అనైతిక రాజకీయ ఒత్తిళ్లు, బదిలీ నిబంధనల ఉల్లంఘనలపై సిపిఐ గట్టి స్వరం వినిపించింది. నిబంధనలకు విరుద్ధంగా, మహిళా ఉద్యోగి హక్కులను కాలరాస్తూ, గతంలో తానే సంతకం చేసి ఫైల్‌ను మూసివేసిన కలెక్టర్ నిర్ణయాన్ని తిరగబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా పరిశ్రమల శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రెడ్డయ్యను కడప జిల్లాకు బదిలీ చేయాలంటూ ఇటీవల దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, కడప పరిశ్రమల శాఖలో ఉన్న రెండు జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో ఒకదానిలో దృష్టిలోపం ఉన్న ఉద్యోగి, మరొకదానిలో సాజిదా బేగం పని చేస్తున్నారు. సాజిదా బేగం కేవలం ఎనిమిది నెలల క్రితమే అన్నమయ్య జిల్లా నుంచి కడపకు బదిలీ అయింది. ఈ నేపథ్యంలో, జీవో నియమాల ప్రకారం మరెవరినీ అక్కడ బదిలీ చేయడం సాధ్యపడదని స్పష్టం చేస్తూ జిల్లా పరిశ్రమల శాఖ నివేదికను జిల్లా కలెక్టర్ ఆమోదిస్తూ ఫైల్‌ను 'క్లోజ్' చేశారు. అయితే, అదే సమయంలో రెడ్డయ్య కమలాపురం ఎమ్మెల్యే పుత్ర చైతన్య రెడ్డి సిఫారసుతో మరోసారి బదిలీకి ప్రయత్నిస్తున్నాడు. దీంతో, పరిస్థితి మలుపుతిరిగింది. సాజిదా బేగం, తాను 30 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నానని, ఒంటరి మహిళగా జీవిస్తున్నానని వివరించి, తనను అన్యాయంగా మళ్లీ బదిలీ చేయడం తగదని స్థానిక ఎమ్మెల్యే మాధవి లతకు వినతిపత్రం ఇచ్చారు.మాధవి లత తొలుత సాజిదా బేగాన్ని కడపలోనే కొనసాగించాలంటూ సిఫారసు లేఖ ఇచ్చారు. కానీ జూన్ 6న రెడ్డయ్యకు మరో సిఫారసు లేఖ ఇస్తూ, సాజిదా బేగం ను అన్నమయ్య జిల్లాకు రెడ్డయ్యను కడపకు బదిలీ చేయాలంటూ కొత్త లేఖను ఇచ్చారు పరిశ్రమల శాఖ మేనేజర్‌పై పీఏ ద్వారా ఒత్తిడి ఒత్తిడి చేస్తూ అనవసర రాజకీయ జోక్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయమై నిన్న సాయంత్రం స్వయానా జిల్లా కలెక్టర్ గారిని కలిసి విన్నపిస్తే కలెక్టర్ గారు కూడా ఒకసారి ఫైల్ క్లోజ్ క్లోజ్ చేసిన తర్వాత మళ్లీ మిమ్మల్ని అన్నమయ్య జిల్లాకు పంపేది ఎవరు? అలా జరగదు ప్రశాంతంగా ఉద్యోగం చేసుకోండి అంటూ జూనియర్ అసిస్టెంట్ సాజిదా బేగం గారికి హామీ ఇచ్చారు. "స్వయంగా కలెక్టర్ ఫైల్‌ను మూసివేసిన తర్వాత మళ్లీ రాజకీయ ఒత్తిడితో వ్యవహారాన్ని తిరిగి తెరవాలన్న యత్నాలు అవమానకరం అని అన్నారు. ఒక మహిళా ఉద్యోగిని నిబంధనల్ని అతిక్రమిస్తూ మరోసారి బదిలీ చేయడం కోసం పదేపదే చట్ట విరుద్ధంగా రాజకీయ ఒత్తిళ్లు తేవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు అది కూడా కూడా ఒక మహిళ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలోనే జరుగుతుండటం మహిళా సమానత్వానికి పెద్ద దెబ్బ. అధికార పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరించడం అసహనానికి దారి తీస్తోంది. తక్షణమే ఈ అక్రమ చర్యలు ఆపకపోతే సిపిఐ ఉద్యమానికి సిద్ధమవుతుంది," అని హెచ్చరించారు. "చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత, నైతికత పాటిస్తామని చెప్పింది. కానీ భిన్నంగా, నేతల సిఫారసులతో అన్యాయమైన బదిలీలు జరగాలని పట్టు పట్టి అవసర రాజకీయ జోక్యంతో జిల్లా కలెక్టర్ పై ఒత్తిడి తీసుకురావడం తగదని వ్యాఖ్యానించారు. ఇటీవల బదిలీల గడువు జూన్ 9న ముగిసినప్పటికీ, ఇప్పుడు వెనకటి తేదీలు చూపిస్తూ అక్రమంగా బదిలీ చేయడానికి కుట్ర జరుగుతోందని సిపిఐ ఆరోపించింది. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ అక్రమాలను ఆపాలని సిపిఐ డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి స్వయాన ప్రతిరోజు ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత నిజాయితీ గురించి మాట్లాడతా ఉంటే ఇక్కడ ముఖ్యమంత్రి ఆలోచనలకు హామీలకు భిన్నంగా స్థానిక నేతలు వ్యవహరించడం ఈ పార్టీ ముఖ్యమంత్రి చెప్పిన దాన్నే వారి పార్టీ నేతలే పాటించకపోతే ఇక ప్రజలకు ఎవరు జవాబుదారితనంగా ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు.

గొబ్బూరు హరి కుటుంబానికి అండగా ఉంటాం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : నియోజకవర్గం పెనగలూరు మండలంలోని కంబాలకుంటకు చెందిన జనసేనపార్టీ నాయకులు గొబ్బూరు హరి తండ్రి ఈశ్వరయ్య ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న తక్షణం స్పందించి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్ర శేఖర్, వెంకటేష్, అలం రమేష్ తదితరులు హుటాహుటిన కంబాల కుంట లోని హరి నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ హరి తండ్రి చనిపోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులు, కూటమి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గాలివీడు : క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి ఆవుల నాగభూషణ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి ప్యారంపల్లి వద్ద వీర జవాన్ మురళి నాయక్ సంస్మరణతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలని, క్రీడారంగంలో రాణించి దేశం గర్వించగలిగేలా ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చన్నారు. బుధవారంఫైనల్ మ్యాచ్‌లో వెంకీ జట్టు,పవన్ జట్లు హోరాహోరీగా తలపడగా, వెంకీ జట్టు విజేతగా నిలిచినది. విజేతగా నిలిచిన జట్టుకు జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఆవుల నాగభూషణ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, వాటర్ షడ్ చైర్మన్ రమణారెడ్డి, జేసీబీ రమణారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్ రెడ్డి, క్రికెట్ టోర్నమెంట్ కన్వీనర్ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరులో భక్తి భావం కలిగి ఉండాలి- మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రామాపురం : నేటి స్పీడ్ యుగంలో మనిషి మనసు ప్రశాంతతకు ఆధ్యాత్మికం ఎంతో దోహదపడుతుందని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని ఓబుల్ రెడ్డి గారి పల్లె లో శ్రీ అవధూత నారాయణస్వామి 76వ వార్షికోత్సవం ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి రోజున నిర్వహిస్తారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గడిగోట మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పండగల లాంటి ఏరువాక పౌర్ణమి రోజున నారాయణస్వామి ప్రతి ఏడాది వార్షికోత్సవం జరుపుకోవడం అనంతరం రైతులు ఏరువాక సైద్యం ప్రారంభించడం శుభ సూచికమన్నారు ఆయన వెంట జడ్పిటిసి మాసన వెంకట రమణ నల్లగుట్టపల్లి సర్పంచ్ నాగ భూషణ్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి ఆలయ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి చిన్నారెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కడప సర్వజన ఆసుపత్రి (రిమ్స్) సూపరింటెండెంట్ గా డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) సూపరింటెండెంట్ గా డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావును నియమిస్తూ ఇటీవల డిఎంఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం అనంతపురం జిజిహెచ్ సూపరిండెంట్ గా పనిచేస్తున్నారు. గతంలో కడప రిమ్స్ ఆసుపత్రి సూపర్డెంట్ గా విధులను నిర్వహిస్తూ అనంతపురం జిజిహెచ్ కు వెళ్లారు. ప్రస్తుతం మరల కడప రిమ్స్ సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ గా బదిలీ అయ్యారు. నేడో,రేపో ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారు.